


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 10-10-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 26 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ధరల స్థిరీకరణకు ఈ-క్రాపింగ్



- ఏపీలో 15 నుంచి పప్పుధాన్యాల సేకరణ
- అపరాల కొనుగోలుకు మార్క్‌ఫెడ్ చర్యలు
- రైతుల మేలుకే కొనుగోలు కేంద్రాలు
- రైతు సంఘాలు ఆందోళన చెందవద్దు
- ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

అమరావతి: ఈ నెల 15 నుంచి రైతుల వద్ద పప్పుధాన్యాలను ప్రభుత్వం సేకరించనుంది. రైతుల పంటలకు గిట్టుబాటు ధర రానప్పుడు ధరల స్థిరీకరణ నిధితో పంటలను కొనుగోలు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పప్పుధాన్యాల సేకరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో రాష్ట్రంలోని 31 కొనుగోలు కేంద్రాల్లో అపరాల కొనుగోలుకు మార్క్‌ఫెడ్ చర్యలు తీసుకుంది. వైఎస్ జగన్ సీఎం బాధ్యతలు స్వీకరించాక తొలుత శనగల కొనుగోలుకు రూ.333 కోట్లు విడుదల చేశారు. రెండో విడతగా కేంద్ర నిధులు వచ్చే వరకు వేచి చూడకుండా ధరల స్థిరీకరణ నిధితో అపరాలను కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కొనుగోలులో నిజమైన రైతులు నష్ట పోకుండా ఉండేందుకు ఈ-క్రాపింగ్‌ను ప్రాతి పదికగా తీసుకోవాలని, రైతులు తరువాయి 2లో..

### చరిత్రలు, సాంస్కృతిక వికాసంతో
# దేశం పరిఢవిల్లింది

- క్లబ్ కల్చర్ కాకుండా పవిత్రభావన ఉండాలి
- రాముడు, శ్రీకృష్ణుడు ఆదర్శపురుషులు
- ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ విజయదశమి సందర్భంగా ఢిల్లీలోని ద్వారకలోగల దసరా మైదానంలో రావణుని దహనం చేశారు. ఇక్కడికి వచ్చేందుకు మోదీ ఢిల్లీ మెట్రోకు చెందిన ఎయిర్‌పోర్టు ఎక్స్‌ప్రెస్‌లైన్‌లో ప్రయాణించారు. కార్యక్రమంలో పాల్గొన్న మోదీ ముందుగా అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు సామూహిక శక్తిని పరిచయం చేశారన్నారు. కొన్ని వేల ఏళ్ల నాటి సంప్రదాయాలు, వీరుల ఘనమైన చరిత్రలు, సాంస్కృతిక వికాసంతో తరువాయి 2లో..

# దేశ భద్రత కోసమే రఫేల్..

- ఎవర్నీ భయపట్టే ఉద్దేశం కాదు
- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్



ఫ్రాన్స్‌: ఫ్రాన్స్ నుంచి దాదాపు రూ.60వేల కోట్ల వ్యయంతో కొనుగోలు చేస్తున్న రఫేల్ యుద్ధ విమానాల్లో మొదటిది మంగళవారం అందింది. ఫ్రాన్స్‌లో దీనిని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ అందుకున్నారు.

రెండు రోజుల ఫ్రాన్స్ పర్యటనకు వెళ్లిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అక్కడ డసోల్ ఏవియేషన్ సంస్థ నుంచి తొలి రఫేల్ యుద్ధ విమానాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రఫేల్ యుద్ధ విమానానికి ఆయుధ పూజను నిర్వహించిన అనంతరం అందులో ప్రయాణించారు. రఫేల్‌లో దాదాపు 25 నిమిషాల పాటు ప్రయాణించిన రాజ్‌నాథ్.. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అత్యాధునిక ఆయుధాలు తరువాయి 2లో..

# కేంద్ర ఉద్యోగులకు దీపావళి కానుక



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నరేంద్ర మోదీ సర్కార్ దీపావళి కానుక అందించింది. డీఏ 5శాతం పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని ప్రకాష్ జవదేకర్ బుధవారం మీడియాకు వెల్లడించారు. దీంతో ప్రస్తుతం ఉద్యోగులకు చెల్లించే 12 శాతంనుంచి 17శాతానికి పెరిగింది. తాజా పెంపుతో కేంద్ర ప్రభుత్వానికి 16 వేల కోట్ల రూపాయల భారం పడనుందని కేంద్రమంత్రి వెల్లడించారు. పెంచిన డీఏను ఈ ఏడాది జూలై నుంచి అమలు చేయనున్నారు. దీంతో తరువాయి 2లో..

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- పార్టీ ఫిరాయింపునకు ఫుల్‌స్టాప్!
- టీడీపీ సమీక్షా సమావేశానికి మంత్రి గంటా హాజరు
- ఫుల్ ఖుషీలో పచ్చ తమ్ముళ్లు
- 10, 11న బాబు విశాఖ పర్యటన



విశాఖ సిటీః పార్టీ మారడంపై గంటా శ్రీనివాసరావు వెనక్కు తగ్గారా!? చాలా రోజుల తర్వాత పార్టీ కార్యాలయానికి వచ్చిన మాజీ మంత్రి. గురువారం చంద్రబాబు నిర్వహించే సమీక్షా సమావేశానికి కూడా వెళతారా?

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు టీడీపీకి గుడ్ బై చెప్పబోతున్నారని జోరుగా ప్రచారం జరిగింది. ఇటు గంటా పార్టీ కార్యక్రమాలకు కాస్త దూరంగా ఉండటంతో అధికార పార్టీ వైఎస్సార్‌సీపీ గూటికి చేరిపోతారని సోషల్ మీడియా మొత్తం కోడై కూసింది. గంటా వెంట ముగ్గురు నలుగురు కాపు నేతలు కూడా పార్టీ మారడం ఖాయమని వార్తలొచ్చాయి. ఇదే క్రమంలో ఒకరిద్దరు పేర్లు కూడా తెరపైకి వచ్చాయి. గంటాతో పాటూ ఆయన వర్గం కూడా ఈ ప్రచారంపై స్పందించలేదు..

ఇదిలా ఉంటే గంటా మాత్రం టీడీపీలో కొనసాగే అవకాశాలే మెరుగ్గా ఉన్నాయనే సంకేతాలు పంపించారు. మొన్నటి వరకు తరువాయి 2లో..

# ఆటో ఎక్కిన ఏపీ మంత్రి

- కొత్త ఒరవడికి శ్రీకారం
- స్థానిక సమస్యల అవగాహనకే..
- ఏపీ రవాణా శాఖ మంత్రి పేర్ని నాని



మచిలీపట్నంః తన నియోజకవర్గంలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన ఏపీ మంత్రి. సెక్యూరిటీ, కాన్వాయ్‌ను పక్కన పెట్టి.. సామాన్యుడిలా ఆటోలో ప్రయాణించిన పేర్ని నాని. తన నిర్ణయం వెనుక పెద్ద కారణమే ఉందట.

ఏపీ రవాణాశాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆటో ఎక్కారు. సామాన్య ప్రయాణికుడిలో కొద్ది దూరం ప్రయాణం చేశారు. తన సొంత నియోజకవర్గమైన కృష్ణాజిల్లా మచిలీపట్నంలో పర్యటించిన మంత్రి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సరదాగా ఆటోలో కాసేపు ప్రయాణించారు. గన్‌మెన్లు, కాన్వాయ్‌తో హడావిడితో కనిపించే మంత్రి నాని.. ఇలా తన కారును వదిలేసి ఇలా ఆటో ఎక్కడం ఆసక్తిగా మారింది. అంతేకాదు ఆటోలో స్థానికులతో కాసేపు ముచ్చటించారు.

సామాన్యుడిలా అందరితో కలిసి ఆటోలో తరువాయి 2లో..

# దసరా రద్దీ దష్ట్యా విశాఖకు ప్రత్యేక రైలు

**పూణే నుంచి సికింద్రాబాద్ మీదుగా విశాఖపట్నానికి**

సికింద్రాబాద్: దసరా రద్దీ దృష్ట్యా పూణే-విశాఖ మధ్య ప్రత్యేక రైలు నడుస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక రైలు నేటి సాయంత్రం గం. 5.00 గంటలకు పూణేలో బయల్దేరనుంది. సికింద్రాబాద్ మీదుగా విశాఖకు చేరుకోనున్నది.




# సీఎంకు రాజమండ్రిలో ఘనస్వాగతం



రాజమహేంద్రవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బుధవారం రాజమహేంద్రవరం విచ్చేసిన సందర్భంగా స్థానిక పోలీస్ ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు హెలికాప్టర్‌లో వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రికి ఘనంగా ప్రముఖులు స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర మంత్రులు రెవెన్యూ శాఖ మంత్రి పిల్లి సుబోస్ చంద్ర బోస్, వ్యవసాయ శాఖ మంత్రి కురాసాల కన్న బాబు, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, రాజానగరం శాసన సభ్యులు మరియు కాపు కార్పొరేషన్ చైర్మన్ జక్కంపూడి రాజా, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు మార్గాని భారత్ రామ్, కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగ గీత, అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింత అనురాధ, రంపచోడవరం శాసన సభ్యురాలు నగులపల్లి ధన లక్ష్మి, కాకినాడ సిటీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్, రామచంద్రపురం శాసన సభ్యులు చెల్లిబోయేన వేణు గోపాల కృష్ణ, నిడదవోలు శాసన సభ్యులు జి.ఎస్.శ్రీనివాస నాయుడు, జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి, ఏలూరు తరువాయి 2లో..

# శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవములు



విశాఖపట్నం : 25వవార్డు కన్వేయర్ బెల్ట్, తామ్‌సెన్ వీధిలో సెప్టెంబర్ 29వతేదీన శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి విగ్రహం నిలుపబడింది. అదే విధంగా ప్రతిరోజు ఉదయం 4గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు అమ్మవారికి జలగంగం అభిషేకం జరు గును. అక్టోబర్ 12వతేదీన అన్న సంతర్పణ జరుగును. అమ్మవారి విగ్రహ దాత పిల్లి గీతిక, ఈ ఉత్సవాల కమిటీ సభ్యులు బురద అప్పల రాజు, పిల్లి నూకరాజు, బురద రాజు, రైవాడ సతీష్, కండిపిల్లి వెంకటరావు, చుక్కా శ్రీను, గుచ్చల వెంకట అప్పారావు, బొండలపు సన్యాసిరావు.

## హౌసింగ్ జాబితాపై ఈనెల 15వరకు దరఖాస్తుల స్వీకరణ

పెద్దాపురం : ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో 28 వార్డుల నందు వార్డు వాలంటీర్లచే సర్వే చేసి, ఆన్లైన్ వేలిడేషన్ తదుపరి నవరత్నాలు అందరికి ఇల్లు పథకం లో అర్హత గల 1956 నెం.లు దరఖాస్తుదారుల జాబితాను మున్సిపల్ ఆఫీసు, వార్డు సెక్రటేరియట్స్ ఆర్.డి.ఒ. ఆఫీస్, ఎమ్.ఆర్.ఒ. ఆఫీస్, రిజిష్టరు ఆఫీస్, మున్సిపల్ స్కూలు నోటీసు బోర్డు నందు ప్రజలకు సమాచారం నిమిత్తం ది.15.10.2019 వరకు ప్రదర్శించడమైనది. సదరు అర్హత గల హౌసింగ్ జాబితాపై మున్సిపల్ కార్యాలయ పనివేళల యందు స్పందన కౌంటర్ ద్వారా ది. 15.10.2019 వరకు అభ్యంతరాలు స్వీకరించబడునని తెలియ జేయడమైనది.

## నేడు చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

చీడికాడ : తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత పైల ప్రసాద్ అన్నారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 10న నారా చంద్రబాబునాయుడు విశాఖజిల్లాఓ పర్యటించి, ముఖ్య నేతలతో విశాఖ పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహిస్తా రన్నారు.

## ఘనంగా దుర్గాదేవి ఊరేగింపు

కొయ్యూరు : మండలంలో కొయ్యూరు లో వెలసిన దుర్గాదేవి ని, మరియు రాజేంద్ర పాలెం రామాలయం లో దుర్గాదేవీ నవరాత్రులు ముగింపు, సందర్భంగా , దుర్గాదేవిని బారి ఊరేగింపు తో, డప్పుల మోతలతో, ఊరేగించారు. రామాలయం కమిటీ వారు, చేసిన ఏర్పాటులు, లో భక్తు లు పాల్గొని తమ కోరికలు నెరవేరుతాయని గట్టి నమ్మకంతో, భక్తి శ్రదధలతో ఉరిగింపులో పాల్గొన్నారు. కోలాట, నృత్యాలతో ఊరేగింపుతో సందడి వాతావరణం నెలకొంది.

## సత్యదేవుని వజ్ర కిరీటమునకు విరాళం రూ.1,21,116/-



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో స్వామివారి వజ్ర కిరీటము తయారీకి విరాళంగా తూ.గో.జిల్లా రాజంపేట మండలం వడిసలేరు గ్రామానికి చెందిన ఉప్పలపాటి.బసవన్న రూ.1,21,116/- విరాళమును దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కు అందజేశారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

# మందుబాబులకు జైలుశిక్ష, జరిమాన

పరవాడ : పరవాడ మండలంలో మద్యం సేవించి పట్టుబడిన 11 మందిని బుధవారము అనకాపల్లి కోర్టులో హాజరు పరచగా వీరిలో 10 మందికి 700 రుపాయిలు చొప్పున జరిమాన విధించిందినీ, అందులో వాడచీపురుపల్లికి చెందిన (సారధి గోపాలకృష్ణ) కు వెయ్యి రూపాయలు జరిమానా, రెండురోజులు జైలు శిక్ష విధించందనీ స్టీల్ ప్లాంట్ ట్రాఫిక్ సిఐ డి.బంగారుపాప, పరవాడ ట్రాఫిఎస్ ఐ కె.రామకృష్ణ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణే ధ్యేయం - యన్‌యస్‌యస్

### - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్




అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్ధానిక శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల యన్.యస్‌యస్ ప్రత్యేక శిబిరములో భాగంగా బుధవారం కత్తిపూడి గ్రామంలో పర్యావరణ - పరిరక్షణ పై అవగాహనను ప్రజలలో కల్పించుట కొరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత పుర్ణచంద్ర ప్రసాద్ ప్రారంభించారు.ఈ ర్యాలీ కత్తిపూడి గ్రామం నుండి శంఖవరం కూడలి వరకు కొనసాగింది.అక్కడ యన్.యస్.యస్ వాలంటీర్లు, సత్యదేవ జూనియర్ కళాశాల అధ్యాపకులు, గ్రామ ప్రజలు కలసి మానవ హారముగా ఏర్పడి పర్యావరణం, పరిరక్షణపై నినాదాలు చేసారు.ఇందులో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని వాడవద్దు అని అవి వాడడం వలన భూ భాగం కలుషితమై ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని అన్నారు.కావున ప్లాస్టిక్ వాడకం నిషేధించుటపై ప్రజలలో అవగాహన కల్పించుట కొరకు యువత నడుం బిగించాలని ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్ వాలంటీర్లతో పాటు సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ దడాల. బాబ్జి,నాగు, కృష్ణ,అర్జుబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ గంటసాల వెంకట్, మాణిక్యాంబల ఆధ్వర్యంలో జరిగాయి.

## పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి వుండాలి



పెద్దాపురం : మహారాణి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.సూర్య నారాయణ ఆధ్వర్యంలో పెద్దాపురం కుమ్మర వీధిలో ఉదయం నుండి విద్యార్ధినీ, విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి వుండాలని ఇంటింటికి వెళ్ళి చెప్పారు. మధ్యాహ్నం నుండి పెద్దాపురం మహారాణి కళాశాల లెక్చరర్స్ వి.అచ్చిరెడ్డి, ఐ.వీరభద్రరావు ద్వారా జీవన నైపుణ్యాలు అనే అంశం మీద ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్. సూర్యనారా యణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పట్టణ ప్రము ఖులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారికి ఎంపీ ప్రత్యేక పూజలు



అనకాపల్లి : అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి నూకాంబిక అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్బంగా ఆలయ కార్య నిర్వాహణాధికారి అన్నపూర్ణ వారికి ఘనంగా స్వాగతం పలికారు. వేదపండితుల మంత్రోశ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వారిని ఆశీర్వదించారు. ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు నిర్వహించారు.

ఆలయ నిర్వాహకులు అమ్మవారి చిత్రపటాన్ని, చీరని, ప్రసాదాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో జోగినాయుడు, సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అప్పన్న జమ్మివేట మహోత్సవం

## శ్రీ రాముని అలంకరణలో భక్తులకు దర్శనం





సింహాచలం : సింహాచలం శ్రీ వారహాలక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక ఉత్సవాలలో వకటైన జమ్మి వేట శమీ పూజ మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. ఉత్సవంలో భాగంగా స్వామి వారిని వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి పవిత్ర గంగ దార జలాలతో అభిషేకించి నిత్య ఆరాధనలు నిర్వహించారు. అనం తరం సాయంత్రం 4 గం లకు స్వామి వారి ఉత్సవ మూర్తులైన గోవింద రాజ స్వామి వారిని శ్రీ రామ చంద్రుని అలంకారం చేసి పల్లకిలో అసీనులు గావించారు మంగళ వాయిద్యాలు వేద మంత్రాలు నడుమ మెట్ల మార్గం గుండా కొండ ద్రిగువకు తీసుకురాగా తోలిపవంచ వద్ద స్వామి వారికి దేవస్థానం ఈ ఓ ఎం వెంకటేశ్వరరావు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు స్వామి వారిని ముందుగా సోదరి పైడితల్లి అమ్మవారి ఆలయానికి తీసుకువెళ్ళి అనంతరం స్వామి వారి ఉద్యాన వనానికి తీసుకువెళ్ళి ప్రత్యే కంగా అలంకరించిన మండపంలో అశీనులు గావించారు స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతర జమ్మి చెట్టు దళములతో అర్చనలు చేశారు అనంతర స్వామివారిని అశ్వ వాహనంపై అదిస్టింప చేసి మూడు వీధులలో గ్రామ తిరువీధి నిర్వహించారు

మొదటి పేజీ తరువాయి

## చరిత్రలు, సాంస్కృతిక వికాసంతో దేశం పరిఢవిల్లింది

దేశం పరిఢవిల్లిందన్నారు. ఈ నేపథ్యంలోనే చేసుకుంటున్న ఉత్సవాలు మనకు సంస్కారాన్ని, సామూహిక జీవన విధానాన్ని నేర్పిస్తున్నాయన్నారు. సంవత్సరంలోని 365 రోజుల్లోనూ ప్రతీరోజూ ఏదోఒక చోట ఏదో ఒక ఉత్సవం జరుగుతుంటుందని అన్నారు. అలాంటి ఉత్సవాలకు క్లబ్ కల్చర్‌తో కాకుండా పవిత్ర భావనతో హాజరుకావాలి. సమయం ఉన్నప్పుడే మనలోని అసుర లక్షణాలను తొలగించుకోవాలి. అప్పుడే రాముని లక్షణాలను అనుభూతి చెందగలం. రాముడిని మన అనుభూతిలోనికి తెచ్చుకోవాలంటే మనం శక్తిసామర్థ్యాలను మరింతగా పెంపొందించుకోవాలని మోదీ తెలిపారు.

## దేశ భద్రత కోసమే రఫేల్..

సమకూర్చుకొని ఏ దేశాన్నీ భయపెట్టే ఉద్దేశం భారత్‌కు లేదన్నారు. కేవలం తమ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యమని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రఫేల్‌లో విహరించడం ఎంతో సౌకర్యంగా, హాయిగా ఉందని .. జీవితంలో ఇలాంటి క్షణాలు ఒక్కసారే వస్తాయని సంతోషం వ్యక్తం చేశారు. ఓ యుద్ధ విమానంలో కూర్చుని సూపర్‌సోనిక్ వేగంతో ప్రయాణిస్తానని తాను కలలో కూడా ఊహించలేదని తన అనుభూతిని పంచుకున్నారు.

రఫేల్ రాకతో వైమానిక దళం మరింత శక్తివంతమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 2021 నాటికి మరో 18 రఫేల్ యుద్ధ విమానాలు భారత్‌కు అందనున్నాయని ఆయన తెలిపారు. మే 2022 నాటికి మొత్తం 36 యుద్ధ విమానాలు భారత్‌కు ఫ్రాన్స్ అప్పగించనుంది. రఫేల్ ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కాల్సిన అవసరం ఉందని, ఆయన సాహసోపేతమైన నిర్ణయాలు దేశ భద్రతకు లబ్ధి చేకూరుస్తున్నాయని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. భారత వైమానిక దళం 87వ వార్షికోత్సవం జరుపుకున్న వేళ రఫేల్ యుద్ధ విమానాన్ని ఫ్రాన్స్ అందజేయడం విశేషం.

ఆర్బీ 001 నెంబరు గల రఫేల్ జెట్‌ను డసోల్ట్ ఏవియేషన్ సంస్థ హెడ్ పైలట్ ఫిలిప్పీ డ్యుచెట్యూతో కలిసి ప్రయాణించారు. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద వైమానిక దళమైన భారత్ వాయుసేనలో బహుళ సామర్థ్యం కలిగిన రఫేల్ చేరికతో మరింత బలోపేతమవుతుందని, గగనతలంలో భద్రత, శాంతికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఫ్రెంచ్ భాషలో రఫేల్ అంటే వాయువేగం.. ఈ యుద్ధ విమానం తన పేరును సార్థకత చేసుకుంటుందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

## కేంద్ర ఉద్యోగులకు దీపావళి కానుక

50 లక్షల మంది ఉద్యోగులకు, 62 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం కలగనుంది. అంతేకాదు ఆశా వర్కర్లకు కేంద్రం అందించే భత్యాన్ని రెట్టింపు చేస్తున్నట్టు కేంద్రమంత్రి ప్రకటించారు. ఇప్పటి వరకు వెయ్యి రూపాయిలుగా ఉన్న ఈ రెమ్యూనరేషన్ ప్రస్తుతం రూ. 2 వేలకు చేరింది.

## ధరల స్ధిరీకరణకు ఈ-క్రాపింగ్

ఈ-క్రాపింగ్‌లో నమోదు చేసుకోకపోతే ఈ నెల 15 లోపు వారి పేర్లను కూడా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు.

***వ్యాపారుల పట్ల రైతు సంఘాల ఆందోళన***

శనగల కొనుగోలు సమయంలో కొందరు రైతులు ఈ-క్రాపింగ్‌లో నమోదు చేసుకోకపోవడంతో కొంత నష్టపోయారు. దీన్ని ద ృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ-క్రాపింగ్‌పై పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ-క్రాపింగ్‌లో నమోదు చేసుకోని రైతులు గ్రామ సచివాలయాల్లోని వ్యవసాయ కార్యదర్శిని కలిసి నమోదు చేసుకోవాలని సూచించింది. ఆ వివరాలను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి రైతులు అపరాలను అమ్ముకోవచ్చని తెలిపింది. గతేడాది రైతులు అమ్ముకున్న అపరాలను వ్యాపారులు రైతుల పేరున నిల్వ చేసుకున్నారు. వారంతా కొనుగోలు కేంద్రాలకు ఆ పంటను తీసుకొచ్చి రైతుకు లభించాల్సిన మద్దతు ధరను తన్నుకుపోయే ప్రమాదముందని రైతు సంఘాల నేతలు చెబుతున్నారు. వ్యవసాయ శాఖ అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు.

***రైతుల మేలుకే కొనుగోలు కేంద్రాలు***

కేంద్ర ప్రభుత్వం క్వింటా పెసలకు రూ.7,050, మినుములకు రూ.5,700లను కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)గా ప్రకటించింది. అయితే.. మార్కెట్‌లో పెసలకు రూ.5,500, మినుములకు రూ.4,700లకు మించి ధర లభించడం లేదు. దీంతో రైతులకు మేలు చేకూర్చేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. రెండో దశలో కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనుంది. గుంటూరు జిల్లా తెనాలి, పొన్నూరు, తూర్పు గోదావరి జిల్లా రంగంపేట, జెడ్ రంగంపేట, క ృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్, మైలవరం, పరిటాల, కర్నూలు జిల్లా నంద్యాల, ఆళ్లగడ్డ, నందికొట్కూరు, ఆత్మకూరు, పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు, పెద్దపాడేరు, నిడదవోలు, జంగారెడ్డిగూడెం, నల్లజర్ల, పోలవరం, కన్నాయిగుట్ట, క ృష్ణారావుపేటల్లో మినుముల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

పెసల కొనుగోలు కేంద్రాలను తూర్పుగోదావరి జిల్లా రంగంపేట, జెడ్ రంగంపేట, క ృష్ణా జిల్లా నందిగామ, పరిటాల, అల్లూరు, చౌటపల్లి, పొన్నవరం, మైలవరం, కర్నూలు జిల్లా నంద్యాల, ఆత్మకూరు, పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు, పెద్దపాడేరు, నిడదవోలు, జంగారెడ్డిగూడెం, నల్లజర్ల, పోలవరం, కన్నాయిగుట్ట, క ృష్ణారావుపేటల్లో ఏర్పాటు చేస్తారు. పెసలు, మినుములు 20 వేల టన్నులు, కందులు 40 వేల టన్నులు రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేయనుంది.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

పార్టీ కార్యాలయం వైపు చూడని వ్యక్తి.. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న వ్యక్తి ఉన్నట్టుండి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశానికి వెళ్లారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతంతో పాటూ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. మొన్నటి వరకు పార్టీ మారడం ఖాయమని ప్రచారం జరగడంతో.. దీనికి ఫుల్‌స్టాప్ పెడుతూ ఆయన పార్టీ కార్యాలయానికి రావడంతో తమ్ముళ్లు ఫుల్ ఖుషీలో ఉన్నారు.

ఇదిలా ఉంటే టీడీపీ అధినేత చంద్రబాబు జిల్లాల పర్యటనలు ఖాయమయ్యాయి. ఈ నెల 10, 11న విశాఖ జిల్లా, 21, 22న శ్రీకాకుళం జిల్లాలో బాబు పర్యటించనున్నారు. ఈ రెండు జిల్లాల్లో నియోజకవర్గాల వారీగా సమీక్షలు, పార్టీ నేతలతో సమావేశాలు నిర్వహించనున్నారు. పార్టీ బలోపేతంతో పాటూ భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. చంద్రబాబు గురువారం పర్యటనకు రానుండటంతోనే విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. గంటా కూడా హాజరయ్యారు. మరి చంద్రబాబు నిర్వహించే సమీక్షకు గంటా వెళతారా? లేదా? అన్నది చూడాలి. స్థానిక టీడీపీ నేతలు మాత్రం ఆయన కచ్చితంగా హాజరవుతారని చెబుతున్నారు.

## ఆటో ఎక్కిన ఏపీ మంత్రి

ప్రయాణించడంతో స్థానికులు అవాక్కయ్యారు. ప్రజలతో కలిసిపోయినప్పుడే స్థానికంగా ఉండే సమస్యలు తెలుస్తాయంటున్నారు నాని. అందుకే ఇలా ఆటోలో ప్రయాణం చేశానంటున్నారు. ఇప్పుడు మాత్రమే కాదు గతంలో కూడా మంత్రి ఆటోలో ప్రయాణించిన సందర్భాలు ఉన్నాయి. ఇలా పేర్ని నాని స్థానికులతో మమేకమవుతూ వారి సమస్యల్ని అడిగి తెలుసుకుంటున్నారు. అంతేకాదు మంత్రి అయ్యాక కూడా తన సొంత నియోజకవర్గమైన మచిలీపట్నం ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారనే పేరు కూడా ఉంది.

## సీఎంకు రాజమండ్రిలో ఘనస్వాగతం



డి.ఐ.జి- ఏ.ఎస్.ఖాన్, రాజమహేంద్రవరం అర్బన్ ఎస్.పి- షిమోషీ, సబ్-కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, కమీషనర్ అభిశక్తి కిషోర్, ఆకుల వీరాజు, మాజీ శాసనసభ్యుడు రౌతు సూర్య ప్రకాష్ రావు, కుడిపూడి చిట్టబ్బాయి, మెడపాటి షర్మిల, జక్కంపూడి విజయ లక్ష్మి, సాగర్ తదితరులు ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికినవారిలో వున్నారు.

# తక్కువ వ్యయంలో విశాఖ కాలుష్య పర్యవేక్షణపై పరిశోధన

### కె. రవిచంద్రకు గీతం పిహెచ్‌డి అవార్డు



సాగర్‌నగర్: విశాఖలో కాలుష్య తీవ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కాలుష్యం స్థాయిని గుర్తించడానికి భారీ యంత్ర సామగ్రితో సంబంధం లేకుండా టెక్స్‌టైల్ మానిటరింగ్ పద్ధతిని కనుగొన్నందుకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కె.రవిచంద్రకు పిహెచ్‌డి అవార్డును ప్రకటించింది. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో తన పరిశోధన జరిపినట్లు డాక్టర్ కె.రవిచంద్ర తెలిపారు. దేశంలోనే తొలిసారిగా గుడ్డముక్కలను (టెక్స్‌టైల్) ఆధారంగా చేసుకుని కాలుష్య తీవ్రతను గుర్తించడంలో తమ పరిశోధనలు విజయవంతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు.

విశాఖలోని పారిశ్రామిక ప్రాంతంలో, నివాస ప్రాంతాలలో తమ నూతన విధానం ద్వారా కాలుష్య తీవ్రతను గుర్తించే ప్రయత్నం చేశామన్నారు. ప్రమాదకర మూలకాలను గుర్తిచడంతో పాటు, కాలుష్యం వివిధ ప్రాంతాలలో ఏ మోతాదులో ఉందో నమోదుచేయడం జరిగిందన్నారు. వాహనాల నుంచి వెలువడుతున్న కాలుష్యకారకాలు పొడరు రూపంలో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే స్థాయిలో ఉన్నాయన్నారు. ప్రామాణిత స్థాయి కంటే కాలుష్యకారకాలు విశాఖ నగరంలో అధికంగా ఉండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. కాలుష్యాన్ని గుర్దించడానికి తేలికైన వ్యయం లేని విధానంగా తన పరిశోధనకు గుర్తింపు లభించిందని ఆయన పేర్కొన్నారు.

# దీపావళి నాటికి ఇసుక కొరత లేకుండా చూస్తాం

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టిశ్రీనివాస రావు



విశాఖపట్నం : దీపావళి పండుగ నాటికి జిల్లాలో ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. సర్క్యూట్ హౌస్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలం లో వరదల మూలంగా ఇసుక కొరత రావడం సాధారణ మేనని అధికారులు తెలియజేశారు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని సింగూరు, మడపాం ఇసుక రీచ్ లు నీటిలో మునిగి ఉన్నాయని, దానికి ప్రత్యామ్నాయంగా విజయనగరం జిల్లా డెంకాడ రీచ్ లో ఇసుకను టోకు వినియోగదారులకు కేటాయించామన్నారు. పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చొరవ తో ఏర్పాట్లు జరిగాయన్నారు. విశాఖపట్నం జిల్లా కు నెలకు లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని, దురదృష్టమేమిటంటే విశాఖ జిల్లాలో ఇసుక రీచ్ లు లేవని తెలిపారు. ప్రస్తుతం రాజమండ్రి నుంచి గోదావరి నది లోని ఇసుక ను నేరుగా భవన నిర్మాణ దారులకు టోకున విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

**నెల రోజుల్లో ముఖ్యమంత్రి పర్యటన:**

విశాఖ నగరంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నెల రోజుల్లో పర్యటనకు వస్తున్నట్లు మంత్రి తెలిపారు. నగరంలో రూ.3 వేల కోట్ల పనులు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని చెప్పారు. ఆయన పర్యటనకు ముందు నగర పరిధిలోని 8 నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మతులు తో పాటు కొత్త రోడ్ల నిర్మాణం డ్రైన్లు స్మశానాలు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.



వన్యప్రాణి వారోత్సవాలలో విశాఖ ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో బుధవారం నిర్వహించిన 65వ వన్యప్రాణి వారోత్సవాల్లో రాష్ట్ర పర్యాటక సంస్కృతిక మరియు యువజన శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు

# జీవీఎంసీ అధికారులతో మంత్రుల సమీక్షా సమావేశం

### బోటు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందజేత

విశాఖపట్నం : ఇసుక కొరతకు సంబంధించి మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జీవీఎంసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మంత్రి అవంతీ శ్రీనివాస్, ఎంపీ ఎం.వి.వి సత్యనారాయణ, ఎమ్మెల్యే గుడివా అమర్‌నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు యుద్ధ ప్రాదిపదికన జీవీఎంసీలోని రోడ్లు, కాల్వలు, శ్మశాన వాటికల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి బొత్స అధికారులను ఆదేశించారు. మరో నెల రోజుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖ పర్యటన నేపథ్యంలో జీవీఎంసీ పరిధిలో మూడు వేల కోట్ల పనులకు ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయనున్నట్లు మరో మంత్రి అవంతి శ్రీనివాస్ పేర్కొన్నారు.

దీపావళి నాటికి విశాఖలో ఇసుకకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, అందుకోసం డెంకాడలో ఇసుక రీచ్ కేటాయింపులు జరపాలని అధికారులను కోరారు.

ఈ సందర్భంగా గోదావరి బోటు ప్రమాదంలో మ ృతి చెందిన బూసర్ల లక్ష్మి కుటుంబానికి మంత్రులు బొత్స, అవంతీలు పది లక్షల నష్ట పరిహారం అందించారు.

# విద్యార్థుల కంటి వెలుగుకు 850 బృందాలు

### డిఎం అండ్ హెచ్‌ఓ డా.ఎస్ తిరుపతిరావు



విశాఖపట్నం: గురువారం నుండి జిల్లాలో ఉన్న పాఠశాలల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్. తిరుపతి రావు తెలిపారు. బుధవారం తమ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 10 ప్రపంచ అంధత్వ నివారణ దినం నుండి ప్రారంభమయ్యే వైయస్సార్ కంటి వెలుగు లో భాగంగా మొదటి విడతగా 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు పాఠశాలల్లోనే కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. 10వ తేదీన గాజువాక జెడ్ పి ఉన్నత పాఠశాల లో పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.10 నుండి 16వ తేదీ వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లాలోని 5,268 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 6 లక్షల 16 వేల 166 మంది కు విద్యార్థులకు పరీక్షలు జరిపుతామని వెల్లడించారు.

లోపాలను గుర్తించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు, కంటి సమస్యలకు శస్త్రచికిత్సలు, వైద్య సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించేందుకు 117 ఆసుపత్రులు, ప్రాథమిక వైద్య కేంద్రాల నుండి 146 వైద్య అధికారులు, 850 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వైద్య సిబ్బంది తోపాటు ఉపాధ్యాయులకు కూడా శిక్షణ ఇచ్చినట్లు తెలియజేశారు. ప్రజలందరూ దీని పట్ల అవగాహన కలిగి వారి పిల్లలకు పరీక్ష లు చేయించాలని ఆయన కోరారు.

# పీవోకే నివాసులకు కేంద్ర పరిహారం

- ఒక్కో కుటుంబానికి రూ.5.5 లక్షలు..
- కేంద్రం సంచలన నిర్ణయం...
- కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్

న్యూఢిల్లీ: 1948లో పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) నుంచి వలస వచ్చి దేశంలోని పలు ప్రాంతాల్లో స్థిరపడిన 5,300 కుటుంబాలపై కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఒక్కో కుటుంబానికి రూ.5.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్టు ప్రకటించింది. వీరంతా జమ్మూ కశ్మీర్‌కి బయటి రాష్ట్రాల్లో స్థిరపరడడంతో జమ్మూ కశ్మీర్ స్థానచలన జాబితాలో చోటు దక్కించుకోలేదు. వీరిని తాజాగా ఈ లబ్దిదారుల జాబితాలో చేర్చి చారిత్రక తప్పిదాన్ని సరిచేసినట్టు కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ వెల్లడించారు.

తాజాగా ప్రకటించిన పరిహారాన్ని ప్రధానమంత్రి అభివృద్ధి ప్యాకేజీ కింద అందజేయనున్నారు. జమ్మూ కశ్మీర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు విడుదల చేయడంతో పాటు, సరిహద్దు రాష్ట్రంలోని లబ్దిదారులకు పలు పథకాల్లో పరిహారం ఇచ్చేందుకు ప్రధాన మంత్రి అభివృద్ధి ప్యాకేజీని కేంద్రం ఏర్పాటు చేసింది. కాగా ఇవాళ జరిగిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ మాట్లాడుతూ.. పీవోకే నుంచి స్థానచలనం పొంది, జమ్మూ కశ్మీర్‌కి బయటి రాష్ట్రాల్లో స్థిర పడి, మళ్లీ తిరిగి రాష్ట్రానికి వచ్చిన 5,300 కుటుంబాలకు కూడా రూ.5.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. నిరాశ్రయులైన కుటుంబాలకు ఈ నిర్ణయంతో న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసి రెండు నెలలు కావస్తున్న సందర్భంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభించిన మంత్రి

### ముత్తం శెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం : తగరపువలస అవంతి కళాశాలలో బుధవారం ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రేంజ్ ఆపరేషన్ డిప్యూటీ డైరెక్టర్ గ్రహాదురై చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక మరియు యువజన శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు జ్యోతి ప్రజల్వనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గ్రహాదురై మాట్లాడుతూ భారతదేశం లో అన్ని పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు సైతం ప్రతీ సామాన్య మానవునికి అంతరిక్ష అనువర్తనాలు వాటి వినియోగం పై సంపూర్ణ అవగాహన కల్పించి ఉత్సాహ పరిచేందుకు ఈ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ఇస్రో ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా 2016 నుండి భారతదేశం లో అనేక రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో ఎస్.హెచ్.ఎ.ఆర్ వంటి అనేక భారతఅంతరిక్ష సంస్థలు ఆయా రాష్ట్రాలు ప్రాంతాల్లో నివహిస్తున్నాయని తెలిపారు. ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్,తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో ఎస్.హెచ్. ఎ.ఆర్ నిర్వహిస్తుండగా అందులో ఈ అవంతి కళాశాల ఒకటనీ తెలిపారు. గత 15 సంవత్సరాలు గా ఇస్రో సాధించిన అఖండ విజయా లను వివరిస్తూ ఉత్సవాల్లో చంద్రయాన్-2 సాధించిన గొప్ప అనుభవాలు వివరించి చంద్ర యాన్2 అతి తక్కువ ఖర్చుతో ప్రయోగించుటయే కాకుండా దక్షిణ ధృవంపై లాండింగ్ చేసిన మొట్టమొదటి దేశం భారతదేశం అని తెలియజేసారు.నేడు భారతదేశం అతి తక్కువ ఖర్చుతోవివిధ దేశాల యొక్క కృత్రిమ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించడంలో ప్రపంచంలో నే అగ్రగామిగా నిలిచిందనీ అన్నారు.

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇస్రో చేపట్టిన టువంటి ఈ వారోత్సవాలు ద్వారా అబ్దుల్ కలామ్,విక్రమ్ సారాభాయ్,సతీష్ ధావన్ వంటి గొప్ప శాస్త్రజ్ఞులు యొక్క కృషి, పట్టుదల, వారిలో దేశభక్తి విద్యార్థులకు తెలియజేసి వారిని విజ్ఞాన వంతులుగా చేసి ఉన్నతశిఖరాలను చేరేందుకు ఇది ఒక గొప్ప వేదిక అని తెలిపారు. ఈ వారోత్సవాలలో ఎస్.హెచ్. ఎ.ఆర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శంభుప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 25మంది ఇస్రో శాస్త్రవేత్తలు ప్రదర్శిం చిన5రాకెట్ నమూనాలు,3 ఉపగ్రహ నమూనాలు గత 50సంవత్సరాలు గా విద్యార్థులను ఎంతో ఆకర్షించాయి. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎన్ వి గణేష్, కళాశాల జనరల్ సెక్రటరీ ప్రియాంక,ఎమ్డీ శ్రావణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్, సందీప్, వైస్ ప్రిన్సిపాల్ అర్జున్ పి ఒ వై. శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వన్యప్రాణి వారోత్సవాల ముగింపు

### - 65వ వన్యప్రాణి వారోత్సవాలు వేడుకలు - జూ పార్క్ ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

### - పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : విశాఖకు వచ్చే పర్యాటకులు జూ పార్క్ ని తప్పనిసరిగా సందర్శించేలా గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఇందిరా గాంధీ జూ పార్క్ లో 65వ వన్య ప్రాణి సంరక్షణ వారోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎం.ఎల్.సి పి.వి.ఎన్.మాధవ్, ఎమ్మెల్యే గుడివాడ అమరనాథ్ పాల్గొన్నారు.

రూ.76.00 లక్షల నిధులతో అభివృద్ధి చేయనున్న ఏనుగుల సంరక్షణ కేంద్రానికి మంత్రి శంఖుస్థాపన చేసారు. మంగళూరు నుంచి తీసుకొచ్చిన రెండు కొత్త పులులను జూలో సందర్శకులు చూడడానికి అవకాశం కల్పించారు. వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల ముగింపు వేడుకల్లో మంత్రి మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు నిధులతో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు, రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి ఆదేశాలతో జూ పార్క్ ని మరింత అభివృద్ధి చేయనున్నట్లు అయన తెలిపారు.



పర్యావరణ సమతుల్యతలో భాగంగా విశాఖ లో కోటి మొక్కలు నాటే ప్రణాళిక లో అందరూ భాగస్వాములు కావాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం అనకాపల్లి ఎం.ఎల్.ఎ గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ దేశంలోనే విశాఖ జూ కి ఒక ప్రత్యేకత ఉన్నదని తెలిపారు. 625 ఎకరాలలో సహజ సిద్ధంగా ఏర్పాడిన జూ ఇదని తెలిపారు. అక్టోబర్ నెల 1 నుంచి 7 వరకు నిర్వహించిన 65వ వన్య ప్రాణి సంరక్షణ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో ఇంచార్జ్ కలెక్టర్ శివ శంకర్, ఐ.ఏ.ఎస్, విశాఖపట్నం సి.సి.ఫ్ రాహుల్ పాండే, ఐ.ఎఫ్.ఎస్., జూ క్యురేటర్ యశోద బాయి, ఐ.ఎఫ్.ఎస్., ; డి.ఎఫ్.ఓ సెల్వం, ఐ.ఎఫ్.ఎస్., విశాఖపట్నం తదితరులు పాల్గొన్నారు.



27వవార్డు ఎల్ఐసి జంక్షన్ వద్ద శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రులు సంబరాల్లో భాగంగా పండ్ల వర్తక సంఘం, సరస్వతి జంక్షన్‌లో టాక్సీ స్టాండ్ వద్ద రెండు ప్రాంతాల్లో అన్నదానంలో పాల్గొన్న సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్, 27వవార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, పండ్ల వర్తక సంఘం సభ్యులు ఆనంద్, ఈశ్వర్ రావు, సత్యనారాయణ,టాక్సీ స్టాండ్ సభ్యులు సూరిబాబు,కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు. బుధవారం రెండు ప్రాంతాల్లో 8,000మందికి అన్నదానం జరిగింది.

# ఘనంగా పరవాడలో నరేష్ జన్మదిన వేడుకులు





పరవాడ : పరవాడ వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో బుదవారముపైల నరేష్ (జిల్లా వైఎస్సార్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి) జన్మదిన వేడుకులు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పెందుర్తిఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్, రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు , పీ.ఎస్.రాజు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేసి పెంచిపెట్టారు.నాయకులు,కార్యకర్తలు నరేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బండారు రామారావు, పైల అప్పలనాయుడు, పైల టివిఅప్పారావు, గొర్లి గోపి, చీపురుపల్లి వైసిపి కన్వీనర్ బురదరాజు, వెన్నెల సన్యాసిరావు,కూండ్రపు సీతారామయ్య, కావలి వాసు,పైల పైడింనాయుడు, గోవింద్, బొంకులదిబ్బ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఐదు పశువులు మృతి

అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం, బుధవారం డుంబ్రి గుడా మండలం రంగిలిసింగి గ్రామ సరిహద్దు కొండల్లో పశువులు మేత మేస్తుండగా సాయంత్రం 5గంటల సమ యంలో పిడుగుపాటుకు 5 ఎద్దులు మరణించడమైనది దీని విలువ సుమారు రూ.1,50000లు ఉంటుంది. కొర్ర రామారావు 3 ఎద్దులు, పాంగి సంక 2 ఎద్దులు పిడుగు పాటుకు అక్కడికక్కడే మరణించాయి.పేద కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఎం నాయకులు. పి.దోంబు. పి.పరసురం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



పిడుగు పాటుకు మృతి చెందిన పశువులు

# ప్రతీ ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలి

## వైఎస్సార్‌సీపీరాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు



సబ్బవరం : ప్రతీ ఒక్కరూ భక్తి భావం పెంపొందించు కోవాలని వైఎస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట్రావు అన్నారు. మండలంలోని అంతకాపల్లి పంచాయితీలోని రావలమ్మపాలెం గ్రామంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా విజయ దశమి సందర్భంగా మంగళవారం టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ డెయిరీ పాల సంఘం అధ్యక్షుడు సబ్బవరపు నర్శిమూర్తి గ్రామ భక్తుల ఆధ్వర్యంలో దుర్గాదేవి నెలకొల్పారు. దుర్గా దేవి అవతారంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు దర్శనం ఇచ్చారు. వైఎస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట్రావు దంపతులు, వైసిపి నాయకులు పాల్గొని దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా చొక్కాకుల వెంకట్రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకుంటే తద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. దుర్గాదేవి అమ్మవారిని దర్శించి ఉపాసించడం ద్వారా సకల భయాలు, శత్రుపీడ, రోగాలు దూరమవుతాయని అన్నారు. ఈ తల్లిని పూజించడం వలన సకల దేవతలను పూజించన ఫలితం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సబ్బవరపు ముత్యాలనాయుడు, మాజీ ఆర్ఈసిఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణ మూర్తి, సబ్బవరపు దేముడు బాబు, సబ్బవరపు శ్రీనువాసరావు, సబ్బవరపు కన్నంనాయుడు, సబ్బవరపు కృష్ణ, సబ్బవరపు సూర్యనారాయణ, ఎస్.ఎమ్ గాంధీ, జక్కన శ్రీరామ్మూర్తి, జక్కన దేముడు, జక్కన సూర్యనారాయణ, సబ్బవరపు దేముడుబాబు, సబ్బవరపు దాసు, సబ్బవరపు దేముడు (సుమన్) సబ్బవరపు ప్రకాష్, జె తరుణ్, ఎస్ నర్శిమూర్తి, సబ్బవరపు సత్యనారాయణ, జె సత్యనారాయణ, సబ్బవరపు చిన్న, గొర్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పేద వధూవరులకు ఆర్థిక సాయం



మాధవధార : 39వ వార్డు మాధవదారకు చెందిన సంబందించిన జాన్సీ , రాము అను పేద వదువరులకు పెళ్లికి ఆర్థిక సాయంగా 20వేలు రూపాయాలు అందిచేందుకు నంబాళ్లా రాజేష్, యం.లక్ష్మీలు నిర్ణయించుకొని ఈ మొత్తాన్ని బుధవారం ఉత్తర నియోజకవర్గ వైకాపా కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు చేతులు మీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, రాఘవులు, బి.గోవింద్ పాల్గొన్నారు.

# తడి-పొడిచెత్త వేరు చేసి అందించేలా చర్యలు తీసుకోవాలి



*-సమీక్షలు, నివేదికలు వాస్తవాలు ప్రతిబింబించేలా రూపొందించండి.*
*-చేసిన ప్రతి పనికి డాక్యుమెంటేషన్ చేయండి.*
*-స్వచ్ఛత హి-సేవ ద్వారా స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంక్ మెరుగుపరచండి.*
*-ఇంటింటి నుండి చెత్త సేకరణ పూర్తి సామర్థ్యంతో సేకరించండి.*
*-అలసత్వం, నిర్లక్ష్యం, నిర్లిప్తతకు తావు లేకుండా విధులు నిర్వర్తించండి*
*-సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదించండి - కమిషనర్ డా.జి.సృజన*

విశాఖపట్నం అక్టోబర్ 9: జివిఎంసి పరిధిలోని తడి-పొడి చెత్తను వేరుచేసి అందించేలా ప్రజలను చైతన్యవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ డా॥జి.సృజన పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాల్‌లో అందరు జోనల్, వార్డు ప్రత్యేక అధికార్లతో బుధవారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమీక్షా సమావేశానికి అందజేసే నివేదికలు, వాస్తవాలు ప్రతిబింబించేలా రూపొందించాలని ఆదేశించారు. నిర్వర్తించే అన్ని పనులకు డాక్యుమెంటేషన్ తప్పనిసరని స్పష్టం చేశారు. పారిశుద్ధ్యం, స్వచ్ఛ సర్వేక్షన్-2020, స్వచ్ఛతాహీసేవా, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తతో వ్యవహరించి లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. ప్రత్యేక అధికార్లు జ్వరం కేసులు నమోదైతే వెంటనే సర్వయిలెన్స్ చేపట్టి వ్యాధులు ప్రభలకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హితవు పలికారు. దోమల వ్యాప్తిని అరికట్టడానికి విస్తృతంగా స్ప్రేయింగ్, ఫాగింగ్ చేపట్టాలని పేర్కొన్నారు. అలసత్వం, నిర్లక్ష్యం, నిర్లిప్తతకు తావు లేకుండా విధులు నిర్వర్తించాలని కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదానికి ప్రజలను చైతన్యవంతం చేయటంతో పాటు భారీగా జరిమానాలు విధించాలని పేర్కొన్నారు. ఆర్.డబ్ల్యూ.ఎ.లు, ఎస్.హెచ్.జిలు, కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్లు సంయుక్తంగా, స్వచ్ఛ సర్వేక్షన్-2020, స్వచ్ఛతాహీసేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని, స్వచ్ఛ విశాఖకు దోహద పడాలని విజ్ఞప్తి చేశారు. ప్రాణాంతక (హెజార్డ్జ్) వేస్ట్ అయిన ఇ-వేస్ట్, పెయింట్స్, ఆయిల్స్, డైపర్స్, హాస్పటల్ వేస్ట్‌ను ప్రత్యేకంగా సేకరించాలని కోరారు. ఇంటింటి నుండి చెత్త సేకరణ-విభజనను-తరలింపును పూర్తి సామర్థ్యంతో నిర్వహించాలని కోరారు. వచ్చే సోమవారం నిర్వహించనున్న సమీక్షా సమావేశానికి పూర్తి వివరాలను పేరామీటర్స్ వారీగా, జోనల్ వారీగా, పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌ను సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా అందరు జోనల్ కమీషనర్లు ప్రత్యేక శ్రద్ధతో బాధ్యతయుతంగా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్ల వారీగా, జోనల్ వారీగా సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశానికి ఎ.డి.సి.లు ఎ.వి.రమణి, సన్యాసిరావు, చీఫ్ ఇంజినీరు, వెంకటేశ్వరరావు, యు.సి.డి.పి.డి. వై.శ్రీనివాసరావు, ఇ.ఓ.ఎ. వై.మంగ పతిరావు, సిసిపి విద్యుల్లత, డి.సి.ఆర్. ఫణిరామ్, సి.ఎం.ఓ.హెచ్. డా॥ఎ.హేమంత్, అందరు జోనల్ కమిషనర్లు ఎ.ఎం.ఓ.హెచ్‌లు, ఎ.పి.డిలు, సి.పి.లు, ఇ.ఇ.లతో పాటు బయాలజిస్టు పైడిరాజు తదితరులు హాజరైనారు.

# కాళీమాత అవతార రూపంలో కన్యకాపరమేశ్వరి

విశాఖపట్నం: వన్‌టౌన్ ప్రాంతంలో గల శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు కాళీమాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్‌బిబి కుమార్ శర్మ నేతృత్వంలో చండీహోమం నిర్వహించినట్లు పెనుగొండ వెంకట చంద్రశేఖర్, వెంకట బాలాజీకుమార్ తెలిపారు.



# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం

భీమునిపట్నం: తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పిచ్చోడి చేతిలో రాయిలా తయారయిందని తెలుగుదేశం పార్టీ భీమిలి పట్టణ అధ్యక్షుడు గంటా నూకరాజు విమర్శించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే అక్రమ కట్టడమని చెప్పి ప్రజా సొమ్ముతో కట్టిన "ప్రజావేధిక " ను కూల్చడంతో మొదలైన జగన్మోహన్ రెడ్డి పరిపాలన రోజు కొక తుగ్లక్ నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్ పరువుప్రతిష్టలు సర్వనాశనం చేశారని గంటా నూకరాజు ఎద్దేవా చేసారు. ఎవరైనా అధికారంలోకి వస్తే పేద ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివ ృద్ధి కోసం ఎటువంటి పథకాలు అమలుచేసి, వారి రుణం తీర్చుకోవాలని చూస్తారని కానీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణం చేసిన దగ్గరనుండి నేటి వరకు గత ప్రభుత్వం మీద ద ృష్టి పెట్టడంతో సరిపోయిందని, ప్రజాధనాన్ని లూటీ చేసేవిధంగా వీరియొక్క నిర్ణయాలు ఉన్నాయని అన్నారు. కొత్త ఇసుక పాలసీ విధానమును అమలులోకి తెస్తున్నామని చెప్పి నేటికి నాలుగు నెలలుగా భవన నిర్మాణ కార్మికులకు గాని అనుబంధ కార్మికులకు గాని పనిలేకుండా చేసి 20 లక్షల మంది కార్మికులను రోడ్డున పడేసిన ఏకైక తుగ్లక్ ప్రభుత్వం ఒక్క జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని గంటా నూకరాజు విమర్శించారు. గత ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా ఎన్.టి.ఆర్. యువనేస్తం పథకం ద్వారా నిరుద్యోగులకు నెలకు 2,000 రూపాయలు చొప్పున 4.60 లక్షల మందికి నిరుద్యోగ భ ృతి ఇచ్చారని అదికారం లోకి వచ్చిన తరువాత యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ పథకాన్ని తీసేసి వై.సి.పి. కార్యకర్తలకు ఉపయోగకరంగా ఉంటుందనే ఏకైక ఉద్దేశ్యంతో వాలంటీర్ వ్యవస్థను తెరమీదకు తీసుకొని వచ్చి కొత్తగా యువతకు ఉద్యోగాలు ఇస్తున్నామని దొంగమాటలు చెబుతున్నార ని అన్నారు. కేవలం మీ పార్టీ కార్యకర్తలకు ప్రజల సొమ్మును ధారాదత్తం చేస్తున్నార ని. 90 శాతం మంది వాలంటీర్ లు వై.సి.పి.పార్టీ వారేనని గతంలో విశాఖపట్నం లో జరిగిన సమావేశంలో మీలో ఒక నాయకుడు మాట్లాడంటే దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు ఏ స్థాయిలో అక్రమాలకు పాల్పడ్డారో తెలుస్తోందని సచివాలయం వ్యవస్థ అని చెప్పి ఉద్యోగ ప్రకటన ఇచ్చి ప్రశ్నా పత్రాలను లీక్ చేయించి మీ పార్టీ కార్యకర్తలకు మంచి ర్యాంకులు వచ్చేవిధంగా చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెరిట్ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకున్న ప్రభుత్వం మీది కాదా అని ప్రశ్నించారు. మెరిట్ లిస్ట్ పెట్టకుండా వెయిటేజ్ లిస్ట్ పెట్టకుండా దొంగ చాటున అపాయింట్ మెంట్ ఆర్డర్లు ఇస్తున్నారని, ఈ నిర్ణయాలు కారణంగా ఐదున్నర కోట్ల ఆంధ్రులు తలదించుకునేలా చేస్తున్నార ని . మీ ప్రభుత్వం చేస్తున్న తప్పుల గురించి ప్రజలు తిరుగుబాటు చేయకుండా సచివాలయం, వాలంటీర్ ఉద్యోగాలు అనిచెప్పి వీటిగురించే ఆలోచించే విధంగా చేయాలనే మీ తాపత్రయం మని మీ పార్టీ ప్రచారం చేయడానికి ప్రజల సొమ్ముతో అధికారకంగా నియమించి రాష్ట్ర ఖజానాను దుర్వినియోగం చేస్తున్నారని. ఇదంతా రాష్ట్ర ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని పేదవారు రోజువారీ కార్మికులు మూడు పూటలా పౌష్టికాహారం తీసుకొనే విధంగా రోజుకి 15 రూపాయలకే మూడు పూటలు రుచికరమైన భోజనం అన్న క్యాంటీన్ ల ద్వారా అందిస్తే. చంద్రబాబు నాయుడు ఈ పథకం పెట్టారనే. ఒకే ఒక



కారణంతో అన్న క్యాంటీన్‌లను మూసివేసి కొన్ని వేలమంది కార్మికుల పొట్ట కొట్టారని గత ప్రభుత్వంలో కరెంట్ పవర్ కట్ అంటే తెలిసేది కాదు కాని మీరు ముఖ్యమంత్రి అయిన దగ్గరనుండి రాష్ట్రం పవర్ కట్ కె పరిమితమైంద ని మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రాన్ని పవర్ కట్ రాష్ట్రంగా మార్చిన గొప్ప వ్యక్తులు మీరే అని అన్నారు.

జగన్ అధికారం లోకి వచ్చిన మొదటి నెలలో మహిళలను, రెండో నెలలో రైతులను, మూడో నెలలో యువ తను, ఇప్పుడు 5 లక్షల మంది ఆటో డ్రైవర్ లను, క్యాబ్ డ్రైవర్ లను దారుణంగా మోసం చేసారని , ఎన్నికల ముందు 10,000 రూపా యలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక పనికి మాలిన ఆంక్షలు పెట్టారని, రాష్ట్రంలో 8 లక్షలకు పైగా ఆటో, క్యాబ్ లు ఉంటే కేవలం 1.73 లక్షల ధరఖాస్తులు ఈ పథకానికి వచ్చాయంటే ప్రభుత్వం ఎంత ఘోరంగా విఫలమైందో అర్ధమవుతుంది.

# అరేబియన్ రాయల్ డైనింగ్ రెస్టారెంట్ ప్రారంభం

విశాఖపట్నంః విశాఖ నగర శాఖాహార, మాంసాహార భోజన ప్రియులకు ఎంతో ఇష్టమైన, రుచికరమైన అరేబియన్ వంటకాలు అందించడానికి డైమండ్ పార్క్ సమీపంలో ఉమా వినయ్ నగర్ బజాజ్ ఎలక్ట్రానిక్స్ మీద అరేబియన్ రాయల్ డైనింగ్ రెస్టారెంట్ మజ్లిస్ దర్బార్ బుధవారం ప్రారంభించినట్లు ఈ సంస్థ యజమాని మేనేజింగ్ డైరెక్టర్ పద్మావతి, సత్యనారాయణ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. రాజుల కాలంనాటి వంటకాలను నోరూరించే రుచులతో అత్యుత్తమ నాణ్యతమైన శుభ్రత వినియోగదారులకు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ రెస్టారెంట్‌ను ప్రారంభించినట్లు తెలియజేశారు. మాంసాహారులకు అన్‌లిమిటెడ్ బఫే రూ. 799లకే, శాఖాహార బఫే రూ. 599లకే అతి తక్కువ ధరకే అందించడం జరుగుతోందని వారు తెలిపారు. బిరియానీ , కబాబులు ప్రత్యేకతలుగా తెలిపారు. రెస్టారెంట్‌లో వందమంది భోజన ప్రియులు కూర్చుని ఆహారాన్ని సేవించవచ్చునని తెలిపారు. వివాహాది, జన్మదిన ఉత్సవాలకు తమ రెస్టారెంట్‌లో జరుపుకోవడానికి తమ రెస్టారెంట్ అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. ఇతర వివరములకు రెస్టారెంట్ సంస్థ పీవో దిలీప్ జనపాల, మేనేజర్ రోషన్ భార్గవ్‌లను సంప్రదించాలని తెలిపారు.

# అర్చకుల జీతాలు 25 శాతం పెంచుతాం

అమరావతి : అర్చకుల సంక్షేమానికి వైఎస్ జగన్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన అర్చక సంఘాల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అర్చకులకు సంబంధించిన అన్ని సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం సీఎం జగన్ ఆదేశాల మేరకు ఓ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అర్చకుల జీతాలను 25శాతం పెంచుతామని చెప్పారు. వంశపారంపర్య అర్చకత్వంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. అర్చకుల ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే సీఎం జగన్ ఆలోచన అని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు ప్రభుత్వ సలహాదా రుడు అజయ్ కల్లాం, దేవాదాయశాఖ అధికారులు, 13 జిల్లాల అర్చక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో హిందూ ధర్మ ప్రచార యాత్ర ప్రారంభం..

## - శ్రీ స్వాత్మానందేంద్ర స్వామి



కరీం నగర్ : విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర స్వామి వారి ఆశీస్సులతో ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర స్వామి వారు తెలంగాణ ధర్మ ప్రచార యాత్రలో భాగంగా మొదట 9 రోజుల పాటు దేవి శరన్నవ రాత్రులు వరంగల్ లో ముగించుకొని, ఈ రోజు కరీంనగర్ జిల్లాలోకి ప్రవేశం చేసారు. కరీంనగర్ జిల్లాలో మొత్తం 4 రోజుల పాటు పూర్తి స్థాయి లో పర్యటిస్తామని వారు ఈ రోజు వేములవాడ రాజన్న దేవాలయం సందర్శన సందర్భంగా మీడియా కు చెప్పడం జరిగింది. ముఖ్యం గా హిందూ ధర్మ పరిరక్షణ కు, సనాతన హైందవ ధర్మ ఉన్నతికి విశాఖ శ్రీ శారదా పీఠం పాటుపడుతుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఒకసారి మా గురువులతో వేములవాడ రాజన్న ఆలయాన్ని సందర్శించడం

స్వామి వారు తెలియదు చేశారు. ముఖ్యం గా తెలంగాణ రాష్ట్రం లో ఎంతో ప్రాముఖ్యత కలిగిన వేములవాడ రాజన్న దేవాలయాన్ని ఈ రోజు సందర్శించడం జరిగింది. ఈ రోజు నుంచి కరీంనగర్ జిల్లాలో పలు ప్రాంతాలను, దేవాలయాలను సందర్శించడం ప్రారంభిం చారు. రేపు కొండగట్టు, ఎల్లుండి ధర్మపురి, ఆ తరువాత కాళేశ్వరం ఇలా పలు దేవాలయాలను స్వామి వారు సందర్శిస్తారు. . నిత్యం శారదా చంద్ర మౌళీశ్వర అర్చన ముగించుకొని, మిగతా సమయం అంతా హిందూ ధర్మ పరిరక్షణ కు మేము కృషి చేస్తామని శ్రీ స్వాత్మానందేంద్ర స్వామి వారు మీడియా కు తెలియజేస్తున్నారు.

## హత్యకేసులో నిందితులు అరెస్టు : ఎస్పీ నయీమ్ అస్మీ

కాకినాడ : కాకినాడ గ్రామీణం తూరంగి గ్రామంలో గత నెల 14న జరిగిన ఉపాధ్యాయుని హత్యకేసులో నలుగురు నిందితు లను అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అద్నామ్ నయీం అస్మీ వెల్లడించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జల్సాలకు అలవాటుపడిన నలుగురు యువకులు డబ్బుకోసమే ఈ హత్యను చేసారని ఉపాధ్యాయుని సెల్ ఫోన్ ఆధారంగా నిందితులను అరెస్టు చేయడం జరిగిం దన్నారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం కాకినాడ గ్రామీణం రేపూరు గ్రామానికి చెందిన గుబ్బల సతీష్‌చంద్ర, ఇసుకపాటి యేసు రాజు హత్యచేయగా అదే గ్రామానికి చెందిన వీరబాబు కొవ్వాడకు చెందిన సాయి హత్యకు సహకరించారని తెలిపారు. తూరంగి గ్రామానికి చెందిన పట్నాల వెంకటరావు రేపూరు గ్రామంలో ఉపాద్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారని రేపూరు గ్రామానికే చెందిన సతీష్ చంద్ర, యేసురాజులను తన ఇంటి వద్ద కొబ్బరి కాయలు దించేందుకు పలుమారులు తీసుకొని వెళ్ళారని తెలిపారు. జల్సాలకు అలవాటు పడిన వీరు ఒక్రమార్గంలో డబ్బు సంపాధించాలని మాష్టారు ఇంటి వద్ద పరిసరాలను పరిశీలించి ఇంట్లో ఎవరూ ఉండరని గమనించిన నిందితులు రెక్కీకూడా నిర్వహించారని తెలిపారు. 14వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఉపాధ్యాయుని ఇంటికి వెళ్ళి ప్రహరీ గోడ దూకి తలుపులన్నీ వేసి ఉండటంతో చాకుతో కిటికీ మెస్ తెరచి పొడవైన వెదురు గెడతో తూర్పు ప్రధాన ద్వారం తీసి లోనికి వెళ్ళి చోరీకి పాల్పడ్డాడన్నారు. అక్కడ వీరికి ఏమీ దొరకక పోవడంతో మృతుడు వెంట్రావు నిద్రిస్తున్న పడక గదిలో బీరువాలో నగలు డబ్బు ఉంటాయనే ఆలోచ నతో చోరికి అవకాశం ఉండదని భావించి నిందితులు నలుగురు కలసి వెంట తెచ్చుకున్నబాకు,ఉపాధ్యా యుని ఇంట్లో ఉన్న కత్తిపీటతో మాష్టారు మెడపై విచక్షణా రహితంగా నరికి, బాకుతో పొడిచి హత్య చేశారన్నారు.

## వెంకన్నపాలెంలో ఘనంగా షిర్డీసాయి పుణ్యతిథి, విజయదశమి మహోత్సవం

చోడవరం : మండలంలోని వెంకన్నపాలెం గ్రామ శివారులో గల షిర్డీసాయి మందిరంలో షిర్డీసాయి పుణ్యతిథి మహో త్సవం ఘనంగా నిర్వహిం చారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుక లలో భాగంగా సాయి బాబా వారికి పంచామృతా భిషేకం, ధృవ మూర్తికి విశేష సహస్ర అర్చనలు, మహిళలచే సామూ హిక కుంకుమార్చనలు అత్యంత భక్తి,శ్రద్ధలతో నిర్వ హించారు. ఫ్యాక్టరీ అధి కారులు, మహిళా భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## చోడవరంలో ఘనంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

చోడవరం: చోడవరం పట్ట ణంలోని పాతబస్టాండ్ ఆవ రణలో గల కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు విజయదశమి ఘనంగా నిర్వ హించారు. పి.శివకుమార్ శర్మ ఆధ్వ ర్యంలో కనకదుర్గ అమ్మ వారికి ప్రత్యేకంగా పుష్పాలతో అలం కరించి, అనంతరం విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు గణేష్, చలపతిరావు ఆధ్వర్యంలో పార్వతీదేవి అమ్మ వారికి సామూహిక కుంకు మార్చనలు ఘనంగా నిర్వ హించారు.


**In the Honourable Court of the XII Additional District S.C,S.T Cases Judge at Visakhapatnam.**
**MOP 339/18**

**Between:**
**Pilli Parvathamma and Other ...Petitioner**
**And**
**Pangi Rajesh and Another ...Respondent**

**Notice to Respondent No.1 and 2**

**R1. Pangi Rajesh Kujjli Village, Paderu(m) Visakhapatnam.**
**R2. D.Krishna Veni, Temple Road, Ramalayam Street, Hanumanthuwaka, Visakhapatnam.**

Take notice that the above M.O.P. filed by the petitioner, for claiming compensition of **4,00,000/-** the same stood posted to on: **25-10-2019** for your appearance on that day you should attend the court in person (or) through Advocate at about **25-10-2019 and 10.30 AM.** filing which the matter will be decided in your absence.

**Advocate for the Petitioner**
**T. Padmanabha Swamy**
**4-229, Sundar Nagar,**
**Old Dairy Form**
**Visakhapatnam.**
**Cell No: 9542561110**

Visakhapatnam.
Date: 09-10-2019



**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**E.P.496/2017 in A.C. 40/2016**

Between :
M/s. Shriram City Union Finance Limited,
MVP Branch, Visakhapatnam …D.Hr
And
A. Satish Kumar and others …J.Drs

**NOTICE UNDER ORDER 21 RULE 64 OF CPC**

**To,**
**J.Dr No.1:**
**Alla Satish Kumar,**
S/o.A. Sri Hari,
D.No.9-13-79/2, CBM Compund, East Extension,
Resapuvanipalem, Visakhapatnam.

Take notice that the above named D.Hr company has instituted the above E.P against you for a sum of **Rs.92,75,959/-** with interest and costs. You are hereby summoned to appear in the above court in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the above E.P on **24-10-2019 at 10:30 A.M.** In default of your appearance on that day the E.P will be heard and determined in your absence.

**KODURI SRINIVASA RAO,** Advocate
**Bharath Apartments,**
**Seethammadhara,**
**Visakhapatnam-13.**


# నవంబర్ 3, 4 తేదీలలో జరుగు సిఐటియు నగర మహాసభలు జయప్రదం చేయండి




విశాఖపట్నం : సిఐటియు గ్రేటర్ విశాఖ నగర 11వ మహాసభలు నవంబర్ 3,4 తేదీల్లో జరుగుతాయి. నవంబర్ 3 ఉదయం 10గం॥లకు మహాప్రదర్శన, బహిరంగసభ వుంటుంది. 3,4 తేదీల్లో సుమారు 500మంది ప్రతినిధులతో మహాసభ జరుగుతుంది. రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శి ముఖ్య అతిధులుగా పాల్గొంటారు. ప్రతి 3సం॥లకు ఒకసారి జరిగే ఈ మహాసభల్లో గత మహాసభ నుండి జరిగిన కార్మికోద్యమాలు, సాధించిన విజయాలు, అపజయాలను సమీక్షించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తాము. ఈ మహాసభలు విజయవంతానికి ఆర్థిక, హార్థిక సహాయ సహకారాలు అందించవలసిందిగా విశాఖ కార్మికవర్గానికి, శ్రేయోభిలాషులకు సిఐటియు విజ్ఞప్తి చేస్తున్నది. కేంద్రంలో రెండవసారి భారీ మెజారిటీతో అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం కార్మికచట్టాలను శరవేగంగా మారుస్తున్నది. ఇప్పటికే వేతన కోడ్ బిల్లును ఆమోదింప చేసుకుంది. రాబోవు పార్లమెంట్ సమా వేశాల్లో ఇతర బిల్లులను ఆమోదించి కార్మికుల్ని నిరాయుధుల్ని చేయడానికి సిద్ధపడింది. దేశ పారిశ్రామిక, ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలుగా నిలిచిన ప్రభుత్వ రంగసంస్థలను బలహీన పరుస్తోంది. ఈ సంస్థల వాటా లను అమ్మి ఈ ఏడు 1.5లక్షల కోట్ల ఆధాయాన్ని రాబట్టాలని నిర్ణయించింది. జాతీయ బ్యాంకులను విలీనం చేసి వేలాది పర్మినెంట్ ఉద్యోగాలకు ఎసరు పెట్టింది. ప్రభుత్వ విధానాల ఫలితంగా ఆటో మొబైల్‌రంగం నేడు తీవ్ర సంక్షోభంలో పడి లక్షల సంఖ్యలో ఉద్యోగాలు పోతున్నాయి. ఒకవైపు దేశభక్తి గురించి మాట్లాడుతూ రెండోవైపు రక్షణరంగ సంస్థల్లో 100శాతం ఎఫ్‌డిఐలను అనుమతించి దేశభద్రతనే ఫణంగా పెడుతున్నది. ఆయిల్, రైల్వే, పోర్టులు, టెలికం, స్టీల్, బ్యాంకులు, ఇన్సూరెన్స్ తదితర అన్ని రంగాలను కార్పొరేట్ శక్తులకు తెగనమ్మి వీరిరుణం తీర్చుకుంటున్నది. దేశంలో 94శాతం వున్న ఆటో, ముఠా, భవననిర్మాణం, చిల్లరవర్తకులు వంటి అసంఘటిత రంగ కార్మికులకు ఇఎస్‌ఐ, పిఎఫ్, పెన్షన్‌తో కూడిన సమగ్రచట్టం కోరు తుంటే రాష్ట్రంలో వున్న భవననిర్మాణ కార్మిక సంక్షేమబోర్డును రద్దు చేసేందుకు సిద్ధపడు తోంది. ఈ స్థితిలో కార్మికుల, ప్రజల, దేశ ప్రయోజనాల కోసం కార్మిక పోరాటాలను ఉధృతం చేయాల్సిన కర్తవ్యం కార్మికవర్గంపై పడింది. ఇందుకు కార్మికవర్గాన్ని సమా యత్తం చేసే విధంగా ఈ మహాసభల్లో కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అధ్యక్షులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, కోశాధికారి ఎస్.జ్యోతీశ్వరరావు, కార్యదర్శి బి.జగన్, ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తదితరులు తెలిపారు.

## వినియోదారుల హక్కుల సంస్థ చినగదిలి మండల ప్రెసిడెంట్‌గా వి.బాలభానుమూర్తి



సింహాచలం:వినియోగదారుల హక్కుల సంస్థ చినగదిలి మండల ప్రెసిడెంట్‌గా విశాఖ పట్నం జిల్లా సింహాచలంనకు చెందిన విజినిగిరి బాల భాను మూర్తిను నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వికాస్ పాండే నియామిక ఉత్త ర్వులు అందజేశారు. చినగదిలి మండల ప్రెసిడెంట్ బాల భానుమూర్తి మాట్లాడుతూ తను చేస్తున్న సమాజ సేవలను గుర్తించి ఈ పదవి ఇచ్చినందున మరింత బాధ్యత పెరిగిందని వినియోగదారుల హక్కులు సమస్య పరిష్కారమే ధ్యేయంగా సంస్థ పనిచేస్తుందని.వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ సిటీ సంయుక్త సెక్రెటరి లోగిశ.గణేష్ పాల్గొన్నారు.

## సాగుభూమి యజమాని నిర్భయంగా తమ సొంత భూమిని కౌలుకు ఇచ్చుకోవచ్చు : ఆర్డీవో మల్లిబాబు



పెద్దాపురం : సాగుభూమి యజమాని నిర్భయంగా తమ సొంత భూమిని కౌలుకు ఇచ్చుకోవచ్చని ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంట సాగుదారు హక్కు చట్టం-2019 కు లోబడి షరతులు విడుదల చేసిందని తెలిపారు. ఈ చట్టం క్రింద ఎవరైనా న్యాయ నిర్ణయాధికారి ముందు భూయజమానికి వ్యతిరేకంగా భూమిపై హక్కును క్లెయిమ్ చేసుకోవడానికి సాక్ష్యంగా పంట సాగుదారు హక్కు పత్రం(సిసిఆర్సి)కార్డు సాక్ష్యంగా ఉపయోగ పడదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పంటల సాగు హక్కు చట్టం-2019 సెక్షన్ 5(బి) ప్రకారం ఋణ అర్హత పత్రం సాగుదారునకు 11 నెలల కాలపరిమితి వుంటుందని చెప్పారు. ఈ కాల వ్యవధిలో పండిన పంటపై మాత్రమే హక్కు కల్పించడమైనదని భూమిపై ఏవిధమైన హక్కును కల్పించలేదని, భూమిపై సర్వహక్కులు భూయజమానికి మాత్రమే చెంది వుంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పంట సాగు హక్కు చట్టం-2019 సెక్షన్ 5(సి) ప్రకారం సిసిఆర్ సి కార్డుదారు పంట ఋణము,పంట భీమా, ఇన్ పుట్ సబ్సిడీ మరియు పంట నష్టం మాత్రమే కౌలురైతు పొందగలరని తెలిపారు.భూమిపై ఎటువంటి స్వాధీన హక్కు గానీ, కౌలు మరియు ఇతర హక్కులు గానీ పొందలేరని తెలిపారు.సీసీఆర్సీ కార్డుని ఉపయోగించి రెవెన్యూ అధికారి పట్టాదారుని యొక్క భూమిపై హక్కును బదలాయించకూడదని తెలిపారు. బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థలు సిసిఆర్సీ కార్డు దారునకు ఇచ్చిన పంట ఋణములను తిరిగి వసూలు చేసుకొనుట బ్యాంకులకు ఫలసాయంపై మాత్రమే హక్కు ఉంటుందని భూమిపై హక్కు ఉండదని తెలిపారు.గ్రామ సచివాలయాలు మరియు గ్రామ వాలంటీర్లు భూమి యజమానికి మరియు సాగు రైతుకు మధ్య అనుసంధాన కర్తగా వ్యవహరిస్తారని తెలిపారు.భూయజమాని అందుబాటులో లేనిచో అంగీకారపత్రం ఈ మెయిల్ ద్వారా ఇవ్వ వచ్చునని తెలిపారు. ఇచ్చిన అంగీకార పత్రాల్ని విఆర్వో ధ్రువీకరిస్తారని తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద భూ యజమానికి కౌలు రైతులకు సంవత్సరానికి రూ.12,500 ఆర్థికసాయం అందజేస్తారని తెలిపారు. ఈ నెల 15 నాటికి పథకం అమలులోకి రానున్న దృష్ట్యా దీనికి సంబంధించిన అర్హత జాబితాను సచివాలయాలకు, పంచాయతీ కార్యాలయాలకు పంపించినట్లు తెలిపారు.అర్హత ఉండి పత్రాలు అందజేయడంలో పెండింగ్ లో ఉన్న వారు వాటిని సరిచేసుకుని గ్రామాల్లోని విఆర్వో కార్యాలయాల్లో రైతులకు చెందిన బ్యాంకు ఖాతాను, ఆధార్ నంబరును ఇచ్చి అప్ డేట్ చేయించుకోవాలని తెలిపారు. రైతు భరోసా పథకానికి డి పట్టా అర్హత ఉన్న రైతుకు రైతు భరోసా పథకం వర్తించదని తెలిపారు. రైతు తమ భూమిని చట్టం 30/సి ప్రకారం నమోదు చేయించుకోవాలని తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వచ్చే సంవత్సరం ఉగాది నాటికి అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ఇండ్ల స్థలాలను కేటాయించడానికి అవసరమైన దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు. వీటిని పరిశీలించి అర్హులు,అనర్హులు జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయం, సచివాలయం, తహశీల్దార్ కార్యాలయం,మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలల్లోను ఈ జాబితాను ఉంచడం జరిగిందని, ఈ నెల 15 నుండి 20 వరకు గ్రామ సభలు నిర్వహించి అనర్హత జాబితాకు సంబంధించినవి,గ్రామ సభల్లో పత్రాలను గ్రామ సభల్లో చూపించి పరిష్కరించుకోవచ్చని ఆర్డీవో తెలిపారు.

# కోలాటం బృందానికి ఘన సత్కారం



అనకాపల్లి : స్థానిక గవర పాలెం లో ని గౌరి సంఘం లో మంగళవారం అన్నమాచార్య అమృత వర్షి ని కోలాటం బృందం ప్రదర్శించిన కోలాటము భక్తులను విశేషంగా ఆకట్టు కున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గౌరి సేవా సంఘం ఏర్పాటు చేసిన ఈ కోలాటం లో లక్ష్మీ దేవి పేట, సా లపు వాని పాలెం, కొత్తూరు, అగనంపూడి బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలాటం బృందం నిర్వాహకులు పీ లా పద్మ, అప్పారావు దంపతుల ను సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎస్ ఎల్ జి. సి. సన్యాసి నాయుడు,రమణా జి, పీ లా ఇందు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఊబిలో మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

### - ఏసీబీ అధికారుల తనిఖీలలో బయటపడ్డ అవినీతి సొమ్ము
### - లక్ష ఐదు వేలు సీజ్ - కీలక డాక్యుమెంట్లు స్వాధీనం





మధురవాడ : మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మరోసారి అవినీతి బాగోతం బట్టబయలైంది. బుధవారం ఏసిబి అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ కార్యాలయం పై పలుమార్లు అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించిన వీరి తీరు మారలేదు. గత కొంతకాలంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంపై అనేక ఆరోపణలు వెల్లువెత్తడంతో ఏసీబీ డిఎస్పీ రంగరాజు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మధురవాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో యదేచ్ఛగా పార్టీల నుంచి సుమారు ఒక శాతం వరకు కమిషన్లు వసూలు చేస్తున్నట్లు గుర్తించామని, రిజిస్ట్రేషన్ లో లెక్కకు మించిన లక్షా ఐదువేల రూపాయల అవినీతి సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకునట్లు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా కృష్ణ అనే వ్యక్తి కార్యాలయంలో సిబ్బంది లాగా వ్యవహరిస్తూ పార్టీల నుంచి కమీషన్లు వసూలు చేస్తున్నట్లు తెలిపారు కృష్ణ వద్ద నుంచి 38వేల రూపాయలను సీజ్ చేశామన్నారు అలాగే సబ్ రిజిస్టార్ విధుల సమయంలో బయటికి వెళ్లి రావటం పై పలు అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. ఈ దాడులపై ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నామని తగు చర్యలు తీసుకుంటామని డిఎస్పి రంగరాజు తెలిపారు. ఈ దాడుల్లో సిఐలు కే లక్ష్మణ మూర్తి,గఫూర్,అప్పారావు, రమణ మూర్తి,రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరాస జంక్షన్‌లో పెట్రోల్ బంక్ ప్రారంభం



మద్రిపాలెం :విశాఖ ఉత్తర నియోజకవర్గం 40వార్డు మద్రిపాలెం, కరాస జక్షన్ లో పెట్రోల్ బంక్ ఓపినింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు. ఈ కార్యక్రమంలో సురేష్,కుమార్,40 వార్డు అధ్యక్షులు జి.వెంకటరెడ్డి, ఆళ్లశివగణేష్, ఆళ్ల గోపి,షేఖ్ బాబ్జి, సుశీల, రామారావు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజయదుర్గా అమ్మవారిగా శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారు

## శారదా పీఠంలో ముగిసిన శరన్నవరాత్రి మహోత్సవాలు

పెందుర్తి: విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు మరియు ఉత్తరపీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారి ఆశీస్సులతో విశాఖ శ్రీ శారదాపీఠ ప్రాంగణంలో గల శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా శరన్నవరాత్రి మహూత్సవాలు విజయదశమితో ముగిసాయి. ప్రతిరోజు మాదిరిగా చివరి రోజు గురువందనంతో పూజా కార్యక్రమాలు ప్రారంభమైనవి. ముందుగా గోపూజ, గణపతి పూజ, పూణ్యహవాచన కార్యక్రమాలను పూజ్య స్వామివారు ప్రారంభించారు. మండపారాధనాది కార్యక్రమాలు కూడా శాస్త్రోక్తంగా పండితులు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారు శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారికి విశేషాభిషేకం నిర్వహించారు. అలాగే చండీహూమం, శ్రీచక్రారర్చన అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీ శారదా స్వరూప రాజా శ్యామలా అమ్మవారు శ్రీ విజయదుర్గా అమ్మవారిగా భక్తులను





అనుగ్రహించారు. శ్రీ శారదా శరన్నవరాత్రుల ముగింపు సందర్భముగా శ్రీ స్వామివారు పీఠప్రాంగణంలో గల శమీ వృక్షమునకు (జమ్మి) ఆయుధ పూజతో పాటు శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారి యొక్క రథమునకు కూడా విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ విప్‌లు శ్రీకాంత్ రెడ్డి మరియు నివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం వందలాది మంది మహిళలు కుంకుమ పూజలలో పాల్గొన్నారు. అనంతరం పూజ్యస్వామివారు అమ్మవారికి ఏకదశహారతులు ఇచ్చారు. అలాగే అశేషంగా తరలి వచ్చిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఇస్కాన్‌లో రావణ దహనం



సాగర్‌నగర్: జగద్గురువు శ్రీల ప్రభుపాదులు స్థాపించిన అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంస్థ సాగర్ నగర్ ఇస్కాన్ విశాఖ నగరశాఖ ప్రాంగణంలో విజయదశమి సందర్భంగా ఘనంగా రావణా దహనం జరిగింది. ఈ రావణా దహనం దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు ప్రతీకగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహానగర విశాఖ వి.ఎం.ఆర్.డి.ఎ. ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 36 అడుగుల ఎత్తు గల రావణుని బొమ్మని దహనం చేశారు. అనంతరం ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ సనాతన సాంప్రదాయానికి చిహ్నంగా నిలిచిన ఇటువంటి ఆధ్యాత్మిక ఉత్సవాలను చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకుని జీవితాలను శ్రీకృష్ణ నామంతో పూనీతం చేసుకోవాలని కోరారు. సంస్థ అధ్యక్షులు సాంబదాస్ మాట్లాడుతూ ఇస్కాన్ స్థాపించిన నాటి నుండి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా విజయదశమి రోజున రావణా దహనం చేస్తున్నామని తెలిపారు. రాముడు, ఆంజనేయస్వామివార్ల వేషధారణలతో సేవకులు



అలరించారు.

ఈ కార్యక్రమంలో ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షుడు సాంబదాస్, మతాజి నితాయిసేవిని, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ఇస్కాన్ జీవితకాల సభ్యులు నగరానికి చెందిన పలువురు ప్రముఖులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కంటి సమస్యలు దూరం చేసేందుకే వైఎస్సార్ కంటి వెలుగు



### రాష్ట్రంలోని 5.40 కోట్ల మంది ప్రజలకు నేత్ర పరీక్షలు
### అనంతపురంలో వైఎస్సార్ కంటి వెలుగుకు సీఎం శ్రీకారం
### తొలిదశలో 70లక్షల మందికి కంటి పరీక్షలు
### ఆరు దశల్లో మూడేళ్లపాటు అమలు

అమరావతి : ప్రజారోగ్య రంగంలో మరో విప్లవాత్మక కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని ప్రజలందరికీ కంటి సమస్యలు దూరంచేయడానికి బృహత్తర కార్యక్రమం అమలు చేయనుంది.

ప్రపంచ కంటిచూపు దినోత్సవం (అక్టోబర్ 10) సందర్భంగా వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రారంభించనున్నారు. అనంతపురం జూనియర్ కాలేజీ గ్రౌండ్స్ వేదికగా గురువారం ఉదయం 11.30 గంటలకు ఈ కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుట్టునున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 5.40 కోట్ల మందికి నేత్ర పరీక్షలు చేసి, వారికి అవసరమైన చికిత్సలను అందిస్తారు. కంటి పరీక్షల నుంచి శస్త్రచికిత్సల వరకు అన్ని సేవలనూ ప్రభుత్వమే ఉచితంగా కల్పించనుంది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 70 లక్షల మందికి పైగా విద్యార్థులకు మొదటి విడతలో కంటి పరీక్షలు నిర్వహిస్తారు.

ఆ తర్వాత మిగిలిన మూడు, నాలుగు, ఐదు, ఆరు దశల్లో కమ్యూనిటిబేస్ ఆధారంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 నుంచి వీరికి పరీక్షలు, చికిత్సలు మొదలు పెడతారు. మొత్తం ఆరు దశల్లో.. మూడేళ్ల పాటు ఈ కార్యక్రమం అమలుకానుంది.

వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం తొలిదశలో భాగంగా అక్టోబర్ 10 నుంచి 16 వరకు 70 లక్షల మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారు. కంటి సమస్యలు ఎదుర్కొంటున్నట్టు గుర్తించిన వారిని నవంబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు రెండోదశలో అవసరమైన వైద్య చికిత్సలు అందిస్తారు.

జిల్లా కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహరిస్తున్న టాస్క్‌ఫోర్స్ కమిటీలు జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తాయి. 42360 మంది ఆశావర్కర్లు, 62500 మంది టీచర్లు, 14000 మంది ఏఎన్‌ఎంలు, 14000 మంది ప్రజారోగ్య సిబ్బంది అన్ని స్కూళ్లలో జరిగే వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో పాలుపంచుకుంటారు.

**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా..**

వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. వైద్యం, విద్య, వ్యవసాయం, ఉపాధికల్పన తనకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వనున్నట్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగానే ఆయన ఒక్కో కార్యక్రమాన్ని అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. అంతేకాకుండా అధికారులతో సమీక్షల సందర్భంగా ఈ రంగాల్లో చేపట్టాల్సిన ముఖ్యమైన అంశాలపై కూడా ఆయన దృష్టి సారించారు. ప్రతి మంగళవారం స్పందన కార్యక్రమంపై నిర్వహించే సమీక్ష సందర్భంగా వైఎస్సార్ కంటి వెలుగు ఎలా నిర్వహించాలన్న దానిపై వైద్యారోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లతో చర్చించారు.

# నవంబర్ 9న గీతం 'వర్సిటీ స్నాతకోత్సవం

### రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కెవిజిడి బాలాజీ

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 10వ స్నాతకోత్సవాన్ని ఈ ఏడాది నవంబర్ 9వ తేదిన నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం ప్రాంగణంలో 2018-19 విద్యా సంవత్సరం నాటికి వివిధ యుజి, పీజీ, పీజీ డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఈ స్నాతకోత్సవంలో తమ డిగ్రీలను అందజేస్తామన్నారు. స్నాతకోత్సవంలో డిగ్రీలను స్వీకరించ దలచిన వారు అక్టోబర్ 16వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తుకు గీతం వెబ్‌సైట్‌ను www.gitam.edu పరిశీలించవలసిందిగా రిజిస్ట్రార్ సూచించారు.

# భారత్-పాక్‌మధ్య శాంతి అవసరం


హైదరాబాద్: కశ్మీర్‌లో జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తున్నట్లు చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తెలిపారు. ఆ దేశానికి చెందిన జినావు ఏజెన్సీ ఈ విషయాన్ని వెల్లడించింది. బీజింగ్‌లో పాక్ ప్రధాని ఇమ్రాన్‌ను కలిసిన తర్వాత జీ జిన్‌పింగ్ కశ్మీర్‌పై తన అభిప్రాయాన్ని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

కశ్మీర్ సమస్యను ఇరు దేశాలు శాంతియుతంగానే పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత పాక్, భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే అవసరమైన మేరకు పాక్‌కు మద్దతు ఇవ్వనున్నట్లు జిన్‌పింగ్ తెలిపారు.

మరోవైపు ఈవారమే చెన్నైకి చైనా అధ్యక్షుడు రానున్న విషయం తెలిసిందే.




### రసాయన శాస్త్రంలో
# ముగ్గురికి నోబెల్




న్యూఢిల్లీ: వివిధ రంగాల్లో చేసిన కృషికి ప్రతి యేటా ఇచ్చే నోబెల్ పురస్కారాలు ఈ యేడాది ప్రారంభమయ్యాయి. రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ పురస్కారం అందజేస్తున్నట్లు కమిటీ బుధవారం ప్రకటించింది. రసాయన శాస్త్రంలో చేసిన విశేష పరిశోధనలు చేసిన ముగ్గురు శాస్త్రవేత్తలకు 2019కి పురస్కారాలు ప్రకటించారు. జాన్ బి గుడెనఫ్, ఎం. స్టెయిన్లీ విట్టింఘమ్, అకిరా యోషినోలు ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. లిథియం అయోన్ బ్యారటీల అభివృద్ధిలో కృషి చేసినందుకు గాను వీరిని నోబెల్ బహుమతికి ఎంపిక చేసినట్లు కమిటీ ప్రకటించింది.

# రోహిత్‌పై ఫోకస్ తగ్గించండి



పుణే: టీమిండియా-దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్‌లో అందరి దృష్టి హిట్‌మ్యాన్ రోహిత్ శర్మపైనే ఉంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో రాణించిన ఈ బ్యాట్స్‌మన్.. టెస్టుల్లో ఓపెనర్‌గా ఎలా రాణిస్తాడనే దానిపై అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు. అయితే విశాఖ టెస్టులో రోహిత్ శర్మ వీరవిహారం చేయడంతో అతడిపై మరిన్ని అంచనాలు పెరిగాయి.

అయితే రోహిత్ టెస్టుల్లో ఎలా ఆడతాడో అనే దానిపై ఫోకస్ పెట్టడం తగ్గించాలంటూ క్రీడా విశ్లేషకులను, మీడియాను టీమిండియా సారథి విరాట్ కోహ్లి విజ్ఞప్తి చేశాడు. దక్షిణాఫ్రికాతో ప్రారంభమయ్యే రెండో టెస్టుకు ముందు ఏర్పాటు చేసిన ప్రి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కోహ్లి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

రోహిత్ వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకున్నాడు. అతడి అనుభవాన్నంతా ఉపయోగించి తొలి టెస్టులో అద్భుతంగా ఆడాడు. ముఖ్యంగా రెండో టెస్టులో అతడి దూకుడైన ఆటతో మ్యాచ్‌పై మాకు మరింత పట్టు దొరికింది. టాపార్డర్ బ్యాట్స్‌మన్ రాణింపుపైనే గెలుపోటములు ఆధారపడతాయి. అనుభవజ్ఞుడైన రోహిత్ ఓపెనర్‌గా ఉండటం జట్టుకు లాభిస్తుంది. అయితే అతడి నుంచి మరిన్ని మంచి ఇన్నింగ్స్‌లు ఆశిస్తున్నాం. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఎలాంటి ఆటనైతే అతడిలో చూశామో టెస్టుల్లోనూ అదే ఆటను కొనసాగించాలని కోరుకుంటున్నాం. అయితే రోహిత్ టెస్టుల్లో ఓపెనర్‌గా ఎలా ఆడతాడు అనే దానిపై అందరూ ఎక్కువ ఫోకస్ పెట్టారు. దీంతో అతడిపై ఒత్తిడి ఎక్కువైంది. క్రీడా విశ్లేషకులకు, మీడియాకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా.. అతడి పాటికి అతడిని ఆడనివ్వండి, రోహిత్‌పై ఫోకస్ తగ్గించుకోండి అంటూ కోహ్లి పేర్కొన్నాడు.

ఇక భారత్- దక్షిణాఫ్రికాల మధ్య రెండో టెస్టు పుణే వేదికగా జరగనుంది. ఇప్పటికే తొలి టెస్టులో గెలిచి ఉత్సాహంలో ఉన్న టీమిండియా ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్ కైవశం చేసుకోవాలని ఆరాటపడుతుండగా.. ఎలాగైన రెండో టెస్టులో గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలని పర్యాటక సఫారీ జట్టు ఆరాటపడుతోంది. ఇక రెండో టెస్టు కోసం టీమిండియాలో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com